తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ గురువారం 17 - 09 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 2

# ఎమ్మార్పీఎస్ శాలిగౌరారం మండల అధ్యక్షుడిగా మస్తాన్

ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన దేవరకొండ మస్తాన్ మాదిగ శాలిగౌరారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి మేడి శంకర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు బగరం శ్రీనివాస్ నేతృత్వంలో శాలిగౌరారం వ్యవసాయ



మార్కెట్ యార్డులో బుధవారం సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగినట్టు తెలిపారు. అధ్యక్షునిగా దేవరకొండ మస్తాన్, అధికార ప్రతినిధిగా మాచర్ల ప్రతాప్, కోశాధికారిగా వేముల నాగరాజు, ఉపాధ్యక్షులుగా మామిడి శివ ప్రసాద్, గుండె అరుణ్, కుసనపల్లి వినయ్, కార్యదర్శులుగా దుప్పెల్లి సైదులు, బాకి స్టాలిన్, దేవరకొండ కృష్ణమూర్తి, మందుల అజయ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దేవరకొండ మస్తాన్ మాదిగ మాట్లాడుతూ మండలంలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పారా లీగల్ వాలంటీర్, తెలంగాణ ఉద్యమకారుడు ఉపేందర్ మృతి



ప్రజావారధి/శాలిగౌరారం

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామానికి చెందిన పారా లీగల్ వాలంటీర్ (న్యాయ సలహా సేవకుడు), తెలంగాణ ఉద్యమకారుడు వైద్యుల ఉపేందర్ (60) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఉపేందర్ నకిరేకల్ కోర్టు ఆధ్వర్యంలో శాలిగౌరారం మండలంలోని అనేక గ్రామాల్లో ప్రజలకు ఉచిత న్యాయ శిబిరాలను నిర్వహిస్తూ, ప్రజలకు న్యాయ సేవలు అందించడంలో ఎంతో కృషి చేశారు. ఆయన అకాల మరణం పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు, అడ్లూరు సర్పంచ్ కట్ట లక్ష్మీవెంకట్ రెడ్డి, వల్లాల గ్రామ సర్పంచ్ భూపతి తిరుపతమ్మఉపేందర్ గౌడ్, ఉపసర్పంచ్ రాగి దావీదు, మార్కెట్ మాజీ డైరెక్టర్ కొల్లు సత్తిరెడ్డి, నకిరేకల్‌కు చెందిన పలువురు అడ్వకేట్లు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.



# నేడు వల్లాలకు ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు రాక

ప్రజావారధి/శాలిగౌరారం

తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ మరియు అభివృద్ధి శాఖ సలహాదారు వి. హనుమంతరావు గురువారం నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో పర్యటించనున్నారు. 17 న ఉదయం శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం హనుమంతరావు స్వయంగా రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపం వద్ద స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించేందుకు హనుమంత రావు రానున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొననున్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
గురువారం
జనరల్ న్యూస్
17 - 09 - 2026


# అంబేద్కర్‌పై అనుచితంగా రాసిన పుస్తకాన్ని నిషేధించాలి

ప్రజావారధి/శాలిగౌరారం



భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలతో హమారా ప్రసాద్ రాసిన పుస్తక ఆవిష్కరణను వెంటనే నిలిపివేయాలని శాలిగౌరారం ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం శాలిగౌరారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై బాబుకు శాలిగౌరారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇందనూరి శ్రీను ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్పిత రాతలతో దళితుల ఆరాధ్య దైవం అంబేద్కర్‌ను కించపరిచే విధంగా రాసిన పుస్తకాన్ని ప్రభుత్వం నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుజాల సర్పంచ్ ఎర్ర రోజాసుధాకర్, జిల్లా నాయకులు పెరమాండ్ల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేష్, మార్కెట్ డైరెక్టర్ దేవరకొండ జయరాజ్, నిమ్మల మధు, వారణాసి నారాయణ, అంబారిపేట వార్డు మెంబర్ మాగి రవి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# గుడిపాటి కవిత కుటుంబానికి విఘ్నేశ్వర యూత్ ఆర్థిక సాయం



ప్రజావారధి/శాలిగౌరారం

ఇటీవల అకాల మరణం చెందిన గుడిపాటి కవిత కుటుంబాన్ని విఘ్నేశ్వర యూత్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కవిత మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన యూత్ సభ్యులు, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర యూత్ సభ్యులు పాల్గొన్నారు.